


epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

08-11-2025,శనివారం




## ప్రజల వినతుల స్వీకరణ - టీడీపీ కార్యకలాపాలపై కీలక చర్చ

**విజయవాడ,నవంబర్08:**అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలతో భేటీ అయ్యారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు,వినతులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించినట్లు సమాచారం.సీఎం మాట్లాడుతూ ప్రజలఅవసరాలు,అభ్యర్థనల ఆధారంగా ప్రభుత్వ పథకాలు మరింత సమర్థంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.పార్టీ బలోపేతంపై సీనియర్ నేతలతో సమీక్ష ప్రజల వినతులు స్వీకరించిన అనంతరం సీఎం చంద్రబాబు పార్టీ వ్యవహారాలపై సీనియర్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర కమిటీ నియామకంపై చర్చిస్తూ, పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపే విధంగా నాయకత్వ నియామకాలు జరగాలని సూచించారు.పార్టీ విస్తరణ,గ్రామ స్థాయి బలోపేతం,వచ్చే ఎన్నికల వ్యూహం వంటి అంశాలపై కూడా అభిప్రాయాలు మార్పిడి చేశారు.కళ్యాణదుర్గంలో కనకదాసు జయంతి వేడుకల్లో మంత్రి లోకేశ్ ఇక అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో శ్రీభక్త కనకదాసు జయంతి ఉత్సవాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. తత్వవేత్తగా,స్వరకర్తగా కనకదాసు సమాజ చైతన్యానికి చేసిన కృషిని ఆయన స్మరించారు. ఆయన భావాలు ఈ రోజుకీ సమాజాన్ని స్ఫూర్తి పరుస్తున్నాయని లోకేశ్ తెలిపారు. అదనంగా,ప్రభుత్వం పేద కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి "ఆదరణ పథకం" కింద ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందని చెప్పారు.ఈ సందర్భంగా పేదలకు వివిధ రకాల పనిముట్లు పంపిణీ చేశారు.లోకేశ్ మాట్లాడుతూ కనకదాసు చూపిన సమానత్వం,సామాజిక న్యాయం మార్గంలో ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.బలహీన వర్గాల అభ్యున్నతే తమ ప్రభుత్వ ప్రాధాన్యమని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.అధికంగా భూ సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, అక్రమ కేసుల గురించి వినతులు వచ్చాయని.. నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుందని.. స్కిల్ సెన్సెస్ నిర్వహించి పరిశ్రమలతో పాటు ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు.. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ను తీసుకు రాబోతున్నామని తద్వార భూ సమస్యలు త్వరగా పరిస్కారం అవుతాయని తెలిపారు.



## రేవంత్ రెడ్డి బర్త్ డే.. మోదీ, చంద్రబాబు విషెస్

**హైదరాబాద్,నవంబర్08:**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షల వెల్లువ కురుస్తోంది. రాజకీయ నాయకుల నుంచి సినీ ప్రముఖుల వరకు,అందరూ సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలుపుతున్నారు.రేవంత్ రెడ్డి ప్రజా సేవలోఎల్లప్పుడూ చురుకుగా ఉండాలని,పలువురు ఆకాంక్షించారు.ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు.మీరు ఆరోగ్యంగా,సంతోషంగా,దీర్ఘకాలం ప్రజా సేవలో కొనసాగాలని కోరుకుంటున్నాను" అంటూ ట్వీట్ చేశారు.రేవంత్ రెడ్డి ఆరోగ్యంగా ఉంటూ తెలంగాణ ప్రజలకు ఇలాగే సేవ చేయాలని మెగాస్టార్ చిరంజీవి ట్వీట్ చేశారు. అటు ఏపీ సీఎం చంద్రబాబు సహా పలువురు, డిప్యూటీ సీఎం భట్టి,పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్య మంత్రికి విషెస్ చెప్పారు. సరిగ్గా జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార సమయంలో సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు రావడంతో.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఖుషీగా ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో వేడుకల్ని బాగా చేస్తున్నారు.కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ స్వయంగా రేవంత్ రెడ్డికి ఫోన్ చేసిజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఆయనకు విషెస్ తెలిపారు.పార్టీ కార్యకర్తలు, అభిమానులు కూడా పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో ఆయనకు శుభాకాంక్షలు చెబుతున్నారు.

# వందే భారత్ రైళ్లను ప్రారంభించిన మోదీ..



.వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈరోజు జెండా ఊపి ప్రారంభించారు.

.మోదీ సందేశం, అభివృద్ధిపై దృష్టి

.ప్రయాణ సమయాన్ని 6 గంటల 40 నిమిషాలకు తగ్గిస్తుంది.

**న్యూఢిల్లీ,నవంబర్ 08:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి నాలుగు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈరోజు జెండా ఊపి ప్రారంభించారు.బనారస్ రైల్వే స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఈ కొత్త సెమీహైస్పీడ్ రైలు సర్వీసులను ఆయన జాతికి అంకితం చేశారు.మోదీ సందేశం,అభివృద్ధిపై దృష్టి ఈ ప్రారంభోత్సవం అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ,ఈ వందేభారత్ రైళ్లు దేశంలో కనెక్టివిటీని మెరుగుపరచడమే కాకుండా,ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయని తెలిపారు.వందే భారత్,నమో భారత్,అమృత్ భారత్ వంటి రైళ్లు భారతీయ రైల్వేలో ఒక నవశకానికి పునాదులు వేస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు.అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక ప్రగతిలో మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని,భారత్ కూడా అదే మార్గంలో వేగంగా ముందుకు సాగుతోందని స్పష్టంచేశారు.కొత్తరూట్లవివరాలు,ప్రయాణ సమయం ఆదా ప్రారంభించిన నాలుగు కొత్త వందే భారత్ రైలు రూట్లు మరియు వాటి ప్రయోజనాలు:బనారస్‌ఖజురహో:వారణాసి, ప్రయాగ్‌రాజ్, చిత్రకూట్ వంటి పుణ్యక్షేత్రాలను యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన ఖజురహోతో కలుపుతుంది. దీనివల్ల ప్రయాణ సమయం 2 గంటల 40 నిమిషాలు ఆదాఅవుతుంది.లక్నో సహరాన్‌పూర్:ఈ మార్గంలో ప్రయాణసమయంసుమారుగంటవరకుతగ్గుతుంది.లక్నో,బరేలీ,మొరాదాబాద్,సహరాన్‌పూర్ ప్రయాణికులకు ప్రయోజనకరంగా ఉంటుంది.ఫిరోజ్‌పూర్ ఢిల్లీ:పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్,పాటియాలా వంటికీలక నగరాలను ఢిల్లీతోవేగంగా అనుసంధానిస్తుంది.ప్రయాణ సమయాన్ని 6గంటల 40నిమిషాలకు తగ్గిస్తుంది.ఎర్నాకుళంబెంగళూరు:దేశంలోని రెండు ప్రధాన ఐటీ,వాణిజ్య కేంద్రాల మధ్య ప్రయాణ సమయాన్ని ఈ రైలు 2 గంటలకు పైగా తగ్గిస్తుంది.

## వణికిస్తున్న చలి.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**హైదరాబాద్,నవంబర్08:**తెలంగాణ రాష్ట్రంలో వర్షాల ప్రభావం తగ్గి,చలి తీవ్రత పెరుగుతోంది. రానున్న రోజుల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా చలి ప్రభావం మరింతగా ఉండబోతోందని తెలిపింది.కనిష ఉష్ణోగ్రతలు 9 నుంచి 14డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని,రాష్ట్రంలోని 23జిల్లాలకు ఎల్లోఅలర్ట్ జారీచేశారు.ఈ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 12 నుండి 14 డిగ్రీల మధ్య ఉండవచ్చని సూచించారు.ప్రజలు రాత్రివేళలు జాగ్రత్తగా ఉండాలని,అవసరమైతే బయటకు వెళ్లడంనివారించాలని సూచించారు.ఆసిఫాబాద్,మంచిర్యాల,నిర్మల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ముఖ్యంగా ఆసిఫాబాద్,మంచిర్యాల,నిర్మల్ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువకు పడిపోవచ్చని అంచనా వేసింది.ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి.శనివారం ఆదిలాబాద్ జిల్లా బేలలో 14.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.రేపటి నుంచి రాష్ట్రంలో



చలి ప్రభావం మరింతగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.ఇప్పటికే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పడిపోవడం ప్రారంభమైంది. శనివారం ఆదిలాబాద్ జిల్లా బేలలో అత్యల్పంగా 14.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. శనివారం రాత్రి నుంచే ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టినా, రేపటి నుంచి చలి ప్రభావం మరింత స్పష్టంగా కనిపించనుందని వాతావరణ శాఖ వివరించింది.

## పెట్టుబడుల సదస్సుకు భారీ ఏర్పాట్లు: ఏ.పి

**విజయవాడ,నవంబర్08:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు వేయడానికి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది.ఈ నెల 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కోసం శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. విశాఖ ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ మైదానంలో సదస్సు జరుగనుండగా,మొత్తం ఎనిమిది ప్రత్యేక హాళ్లను నిర్మిస్తున్నారు.వీటిలో పెట్టుబడుల ప్రదర్శనలు, సాంకేతిక సమావేశాలు,వ్యాపార చర్చలు జరగనున్నాయి.రాష్ట్రానికి దేశీయ,అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే వేదికగా ఈ సమ్మిట్ నిలవనుందని అధికారులు పేర్కొంటున్నారు.సదస్సు ప్రారంభోత్సవానికి భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ హాజరుకానున్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగే



ఈ సమ్మిట్‌లో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ప్రధాన అతిథిగా పాల్గొంటారు.అదేవిధంగా,33దేశాలకు చెందిన వాణిజ్యమంత్రులు,వ్యాపార ప్రతినిధులు,అంతర్జాతీయ సంస్థలప్రతినిధులు ఈకార్యక్రమానికి హాజరవుతున్నారు.ఈ సమ్మిట్ ద్వారా పోర్ట్ సిటీ విశాఖపట్నంను గ్లోబల్ బిజినెస్ డెస్టినేషన్‌గా ప్రోత్సహించడమే >>2



## ఈ రోజు బంగారం ధరలు పడిపోయాయి మహిళలకు గుడ్‌న్యూస్..

**న్యూఢిల్లీ,నవంబర్ 08:**బంగారం కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి ఇవాళ మంచి వార్త లభించింది.పసిడి ధరలు గత కొన్ని రోజులుగా హెచ్చుతగ్గులు ఎదుర్కొంటున్నాయి.అయితే, తాజాగా బంగారం ధరల్లో తగ్గుదలనమోదైంది.ఇది ముఖ్యంగా మహిళలకు మరియు పండగలు, వివాహాల కోసం కొనుగోలు చేయాలనుకునే వారికి ఉపశమనంగా మారింది.గత నెలల్లో అంతర్జాతీయ మార్కెట్ అనిశ్చితుల కారణంగా బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరాయి.24 క్యారెట్ బంగారం ధర తులానికి రూ.1.30 లక్షల దాకా వెళ్లిన సందర్భాలూ ఉన్నాయి.దీని వల్ల బంగారం కొనుగోలు డిమాండ్‌తగ్గింది.అయితే ప్రస్తుతం ధరల్లో కాస్త స్థిరత్వం రావడంతో మార్కెట్లో కొనుగోలు మళ్లీ కదలికలోకి వస్తోంది.అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం (08/11/25):అంతర్జాతీయంగా యూఎస్ డాలర్



బలపడుతోంది.సాధారణంగా డాలర్ విలువ పెరిగితే బంగారం ధరపడిపోవడం సాధారణమైన విషయం.అదే ఇప్పుడు కూడా జరుగుతోంది. స్పాట్ గోల్డ్ ఔన్సుకు సుమారు 4,000 వద్ద ట్రేడవుతోంది.సిల్వర్ ఔన్సుకు 48.38 వద్ద ఉంది.మరోవైపు రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 88.73 వద్ద బలహీనంగా కొనసాగుతోంది.ఈ మారకపు విలువ కూడా బంగారం మీద ప్రభావం చూపిస్తోంది.హైదరాబాద్‌లో ఇవాళ బంగారం ధరలు హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ బంగారం ధర ఇవాళ రూ.500 తగ్గింది.దీంతో తులం ధర ఇప్పుడు1,11,850 గాఉంది. అంతకుముందు రోజు ఇది రూ.1000 పెరిగిన సంగతి తెలిసిందే.అలాగే, 24 క్యారెట్ పుత్తడి ధర కూడా 10 గ్రాములకు 550 తగ్గి 1,22,020 కి చేరింది.ఈ తగ్గుదల కొంతమేర వినియోగదారులకు ఉపశమనం ఇస్తోంది.వెండి ధర స్థిరంగా (08/11/25) :ఒకవైపు బంగారం తగ్గుతుండగా,వెండి ధరలో మాత్రం ఈ రోజు మార్పు లేదు. హైదరాబాద్ మార్కెట్లో వెండి కేజీ ధర1,65,000 వద్ద యథాతథంగా కొనసాగుతోంది.

## గూగుల్ మ్యాప్స్‌లోనే బస్ టికెట్ బుకింగ్ సదుపాయం



**విజయవాడ,నవంబర్08:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికుల సౌకర్యార్థం మరో కొత్త సాంకేతిక విధానాన్ని ప్రవేశపెట్టింది.ఇకపై ప్రజలు బస్ టికెట్ బుకింగ్ కోసం వెబ్‌సైట్ లేదా యాప్‌లోకి ప్రత్యేకంగా వెళ్లాల్సిన అవసరం లేదు.గూగుల్ మ్యాప్స్‌లోనే గమ్యస్థానం సెర్చ్ చేస్తే ఆ రూట్‌లో తిరిగే రిజర్వేషన్ సదుపాయం కలిగిన బస్సులు,బయలుదేరే సమయం,ప్రయాణ సమయం వంటి వివరాలన్నీ ప్రత్యక్షంగా కనిపిస్తాయి.గూగుల్ ప్రతినిధులతో చర్చలు పూర్తయ్యాయి ఉదాహరణకు,మీరు అని గూగుల్ మ్యాప్స్‌లో సెర్చ్ చేస్తే,ఆ మార్గంలో తిరిగే బస్సులు,బయలుదేరే సమయాలు,టికెట్ లభ్యత వివరాలు ఆటోమేటిక్‌గా ప్రదర్శించబడతాయి.వాటి మీద క్లిక్ చేస్తే వెబ్‌సైట్‌లోకి తీసుకెళ్తుంది.అక్కడ నుంచి టికెట్ బుకింగ్ పూర్తి చేయవచ్చు.ఈ మేరకు గూగుల్ ప్రతినిధులతో చర్చలు పూర్తయ్యాయి.మార్గంలో అమలుచేయగా విజయవంతమైంది.త్వరలో అన్ని రూట్లలో మొదలుకానుంది.ప్రస్తుతం రోజువారీగా వేలాది బస్సులను నడుపుతోంది.దీర్ఘదూర, పట్టణ, గ్రామీణ సర్వీసుల్లో టికెట్ బుకింగ్ వ్యవస్థను మరింత సులభతరం చేయడమే ఈ ప్రాజెక్ట్ ఉద్దేశ్యం.గూగుల్‌మ్యాప్స్ సహకారంతో ప్రయాణికులకు సమయాను సారంబస్సు వివరాలు, మార్గాలు, మధ్య స్టాప్‌లు,రియల్ టైమ్ ట్రావెల్ అప్‌డేట్లు కూడా అందుబాటులోకి రానున్నాయి.ఇక ఈ కొత్త ఫీచర్ వల్ల ప్రయాణికులు బస్సు సమయాలు లేదా లభ్యత కోసం కౌంటర్ల వద్ద నిలబడాల్సిన అవసరంఉండదు.దీనివల్ల సులభంగా లభిస్తుంది.దీంతో సమయం,శ్రమరెండూ ఆదాఅవుతాయి.గూగుల్ మ్యాప్స్ ద్వారా బుకింగ్ సదుపాయం అందించడం మరో ముందడుగు.గూగుల్ మ్యాప్ సరికొత్త ఫీచర్స్‌ను జోడించనుంది.ఏఐ ఫీచర్ సహాయంతో గూగుల్ మ్యాప్‌ను అప్‌డేట్ చేసిన విషయం తెలిసిందే.గూగుల్ మ్యాప్స్‌లో ఇటీవల చేర్చిన సరికొత్త ఫీచర్‌లలో ఆధారిత నావిగేషన్, >>2

## అమెరికా వీసా, గ్రీన్ కార్డ్ నిబంధనలు కఠినం

**న్యూఢిల్లీ,నవంబర్ 08:**యునైటెడ్ స్టేట్స్‌లో వీసా లేదా గ్రీన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసేవిదేశీయులకు కొత్తకఠిన నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ముఖ్యంగా మధుమేహం,గుండె సంబంధిత వ్యాధులు ,ఊబకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారిపై ఈ నియమాలుప్రత్యక్షప్రభావం చూపించనున్నాయి.అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ఈ కొత్త మార్గదర్శకాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాలకు పంపింది. వాషింగ్టన్‌కుచెందిన రేనీసీ హెల్త్ న్యూస్ రిపోర్టు ప్రకారం,ఈ మార్గదర్శకాలు అధికంగా శాశ్వత నివాసం కోసందరఖాస్తు చేసేవారికి లక్ష్యంగాపెట్టబడ్డాయి. వీసా అధికారులను, అభ్యర్థి లేదా వారి కుటుంబ సభ్యులకు ఉన్న ఆరోగ్య సమస్యలు భవిష్యత్తులో అమెరికా ప్రభుత్వంపై భారీ వైద్య ఖర్చుల భారాన్ని మోపే అవకాశం ఉందో లేదో పరిశీలించాలని ఆదేశించారు.దీనిని ప్రమాణంగాపరిగణిస్తారు.ఈమార్గదర్శకాల ప్రకారం,వీసాఅధికారులు కార్డియో వాస్క్యులర్ వ్యాధులు,క్యాన్సర్, డయాబెటిస్,మెటబాలిక్ రుగ్మతలు, న్యూరాలజికల్




సమస్యలు,మానసిక ఆరోగ్య సమస్యలు,మరియు ఊబకాయం వంటి పరిస్థితులు భవిష్యత్తులో అధిక వ్యయ చికిత్స అవసరమవుతాయా అని అంచనా వేయాలి.ఊబకాయం ఉన్న వ్యక్తులకు ఆస్తమా,స్లీప్ అప్నియా,హై బ్లడ్ ప్రెషర్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున,దీర్ఘకాలిక >>2

## సునీతపై తప్పుడు కేసు..అధికారులకే బిగుస్తున్న ఉచ్చు



**విజయవాడ,నవంబర్08:**మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది.వివేకా కుమార్తె వైఎస్ సునీత,ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖరరెడ్డి,సీబీఐ అధికారి రాంసింగ్‌లపై తప్పుడు కేసు నమోదు చేయించారన్న ఆరోపణలతో ఇద్దరు విశ్రాంత పోలీసు అధికారులపై కేసు నమోదు చేసేందుకు రంగం సిద్ధమైంది.విశ్రాంత ఏఎస్పీ రాజేశ్వర్ రెడ్డి, ఏఎస్ఐ రామకృష్ణారెడ్డిలపై త్వరలోనే ఎఫ్ఐఆర్ నమోదు కానుంది.తప్పుడు కేసు నమోదు ప్రక్రియ 2023 డిసెంబర్ 15న వివేకా వ్యక్తిగత సహాయకుడు (పీఏ) ఇచ్చిన ఫిర్యాదు మేరకు సునీత,సీబీఐ అధికారి రామ్ సింగ్‌పై కేసు నమోదైంది.అయితే,ఈ కేసు నమోదు ప్రక్రియలో అప్పటి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపణలు వచ్చాయి.ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి తన ఇంట్లోనే ఫిర్యాదుదారుడి నుంచి వాంగ్మూలం తీసుకోగా,దాని ఆధారంగా ఏఎస్పీ రాజేశ్వర్ రెడ్డి కేసు నమోదు చేయడంలో కీలక పాత్ర పోషించారు.పోలీసు దర్యాప్తులో నిర్ధారణ, >>2

## పెట్టుబడుల సదస్సుకు భారీ ఏర్పాట్లు: ఎ.పి

>> లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. పరిశ్రమలు, టూరిజం,ఐటీ,పునరుత్పత్తి శక్తి,లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులు రావచ్చని అంచనా వేస్తున్నారు.ప్రాంగణంలో సుమారు 1,600 మంది ప్రముఖులు కూర్చునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు పూర్తయ్యాయి.స్టేజీ,సౌండ్ సిస్టమ్,లైటింగ్,భద్రతా ఏర్పాట్లను అత్యాధునిక సాంకేతిక పద్ధతులతో సిద్ధం చేస్తున్నారు.విశాఖ నగరంలోని ప్రధాన రహదారులు,బీచ్ రోడ్లను శుభ్రపరిచే పనులు వేగంగా సాగుతున్నాయి.అంతర్జాతీయ ప్రమాణాలతో సదస్సు నిర్వహించాలనే సంకల్పంతో అధికారులు 24 గంటలపాటు పనులు కొనసాగిస్తున్నారు. విశాఖలోజరుగుతున్న ఈసమ్మిట్ ద్వారా రాష్ట్రానికి వేలకోట్ల పెట్టుబడులు ఆకర్షితమవుతాయని,యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం విశ్వసిస్తోంది.

## గూగుల్ మ్యాప్స్‌లోనే బస్ టికెట్ బుకింగ్ సదుపాయం

>> ఛార్జింగ్ స్టేషన్ల సమాచారం,మెరుగైన ట్రాఫిక్ అలెర్ట్‌లు,స్థానిక నిపుణుల సిఫార్సులు వీక్షణ వంటివి ఉన్నాయి.ఈ ఫీచర్‌లు యూజర్ అనుభవాన్ని మెరుగుపరచడం వినియోగదారులకు మరింత సులభంగా ప్రయాణించడానికి సహాయపడతాయి.

## అమెరికా వీసా, గ్రీన్ కార్డ్ నిబంధనలు కఠినం

>> వైద్య సంరక్షణకు ఖర్చు పెరిగే అవకాశం ఉందని ఈ మార్గదర్శకాలు సూచిస్తున్నాయి.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరొకసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, వలసల నియంత్రణపై అనేక కఠిన చర్యలు తీసుకున్నారు.ఇందులో వీసా ఫీజు పెంపు,గ్రీన్ కార్డ్ దరఖాస్తులపై కఠిన పరిశీలన వంటి చర్యలు కూడా ఉన్నాయి.తాజా ఆరోగ్య పరమైన ఈ మార్గదర్శకాలు ముఖ్యంగా ఇండియన్ అభ్యర్థులకు ఎక్కువ ప్రభావం చూపవచ్చు,ఎందుకంటే భారతీయులలో మధుమేహం మరియు గుండె సంబంధిత వ్యాధులు అధికంగా కనబడుతున్నాయి.

## అధికారులకే బిగుస్తున్న ఉచ్చు

>> కొత్త ఫిర్యాదుఈ కేసుపై విచారణ జరిపిన పోలీసులు,ఇది ఉద్దేశపూర్వకంగా పెట్టిన తప్పుడు కేసని నిర్ధారణకు వచ్చారు.ఈ మేరకు 2025లో న్యాయస్థానంలో క్లోజర్ రిపోర్ట్ కూడా దాఖలు చేశారు.దీంతో,తప్పుడు కేసు నమోదు వెనుక ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులు నిర్ణయించారు.ఈ క్రమంలో,లింగాలకు చెందిన కుళ్లాయప్ప అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా విశ్రాంత అధికారులు రాజేశ్వర్ రెడ్డి,రామకృష్ణారెడ్డిలపై కొత్తగా కేసు నమోదు చేయనున్నారు.ఒకప్పుడు ఫిర్యాదులు స్వీకరించి,కేసు నమోదు చేసిన అధికారులే ఇప్పుడు నిందితులుగా మారనుండటం వివేకా హత్య కేసు విచారణలో మరోసారి చర్చనీయాంశంగా మారింది.

## నేడు రేపు బెంగళూరు లో మోహన్ భగవత్ ప్రసంగం



**హైదరాబాద్,నవంబర్08:** రాష్ట్రీయస్వయంసేవక్ సంఘ్ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తి కావడంతో దేశవ్యాప్తంగా వేడుకల వాతావరణం నెలకొంది.అక్టోబర్ 2,2025న విజయదశమి సందర్భంగా ఆర్ఎస్ఎస్ తన శతాబ్ది ఉత్సవాలను ప్రారంభించింది.ఈ సందర్భంగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో విజయదశమివేడుకలు,యువజన సమావేశాలు, సామాజిక ఐక్యత కార్యక్రమాలు, హిందూ సదస్సులు,ప్రముఖులతో చర్చలు వంటి పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది.డాక్టర్ మోహన్ భగవత్ శతజయంతి వేడుకల భాగంగా సంఘ్ సర్‌సంఘ్‌చాలక్ డాక్టర్ మోహన్ భగవత్ నవంబర్8 మరియు 9 తేదీలలో కర్ణాటక రాజధాని బెంగళూరులో ప్రత్యేక ఉపన్యాసం ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమర100 ఇయర్స్ ఆఫ్ ది సంఘ్: న్యూ హారిజన్స్" సిరీస్‌లో రెండవ ఉపన్యాసం.ఇది బెంగళూరులోని బనశంకరిలో ఉన్న పిఇఎస్ విశ్వవిద్యాలయంలో జరుగనుంది. ఈ ఉపన్యాసానికి దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,తమిళనాడు,కేరళల నుండి సుమారు 1,200 మంది ప్రముఖులు హాజరుకానున్నారు.విద్య,సాహిత్యం,కళలు,సైన్స్,జర్నలిజం,పరిపాలన,పరిశ్రమ,క్రీడలు,ఆధ్యాత్మికత వంటి విభిన్న రంగాల ప్రతినిధులను ఆహ్వానించారు.

## వివేక్ రామస్వామిని ప్రశంసల తో ముంచెత్తిన ట్రంప్



**వాషింగ్టన్,నవంబర్08:**భారత సంతతికి చెందిన అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలతో ముంచెత్తారు.ఆయనను ప్రత్యేకమైన వ్యక్తి అంటూ ట్రంప్ ఒక పోస్టు పెట్టారు.వివేక్ రామస్వామి వచ్చే ఏడాది జరగనున్న ఒహాయో గవర్నర్ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో,ఆయనకు మద్దతుగా ట్రంప్ ఈ పోస్టు చేశారు.ట్రూత్ సోషల్ వేదికగా మద్దతు ప్రకటనట్రంప్ తన ట్రూత్ సోషల్ మాధ్యమం వేదికగా స్పందిస్తూ, ఒహాయో రాష్ట్రాన్ని గ్రేట్ స్టేట్‌గా అభివర్ణించారు.ది గ్రేట్ ఒహాయో రాష్ట్రానికి వివేక్ రామస్వామి పోటీ చేస్తున్నారు. నాకు ఆ ప్రాంతం అంటే ఎంతో ఇష్టం.2016,2020,2024 ఎన్నికల్లో నేను భారీ విజయం సాధించాను.వివేక్ నాకు బాగా తెలుసు. అధ్యక్ష ఎన్నికల్లో నాతోనే పోటీకి వచ్చాడు. అతడు ప్రత్యేకమైన వ్యక్తి.వివేక్ యువకుడు,తెలివైనవాడు,చాలా మంచి వ్యక్తి. అతనికి మన దేశం అంటే ఎంతో ఇష్టం" అని ట్రంప్ పేర్కొన్నారు.వివేక్ రామస్వామి ఎన్నికైతే గొప్ప గవర్నర్ అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.గవర్నర్‌గా వివేక్ లక్ష్యాలుఒహాయో తదుపరి గవర్నర్‌గా ఆ ప్రాంత ఆర్థికాభివృద్ధికి వివేక్ కృషి చేస్తారని ట్రంప్ అన్నారు.సరిహద్దులను సురక్షితంగా ఉంచడం,వలస నేరాలను అరికట్టడం,శాంతిభద్రతలను కాపాడటం,ఎన్నికల సమగ్రతను ముందుకు తీసుకువెళ్లడం కోసం ఆయన అవిశ్రాంతంగా పోరాడుతారని ట్రంప్ పేర్కొన్నారు.

## ఎన్డీఏ కి మద్దతుగా బీహార్ లో నారా లోకేష్ ప్రచారం



**విజయవాడ,నవంబర్08:**జాతీయ స్థాయిలో తిరిగి తన ప్రభావాన్ని చూపేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధమవుతోంది. ఆంధ్రప్రదేశ్ ఐటీ,పంచాయతీరాజ్ మంత్రి మరియు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్,బీహార్ అసెంబీ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు.ఎన్డీఏ (జాతీయ ప్రజాస్వామ్య కూటమి)అభ్యర్థులకు మద్దతుగా ఆయన రెండు రోజుల పాటు బీహార్‌లో పర్యటించనున్నట్లు సమాచారం.వివరాల ప్రకారం, నవంబర్ 8న కల్యాణదుర్గం పర్యటన అనంతరం లోకేశ్ నేరుగా పాట్నాకు బయలుదేరి, సాయంత్రం రెండు ముఖ్యమైన సమావేశాల్లో పాల్గొంటారు.తర్వాతి రోజు ఉదయం పాట్నాలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ఆయన ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా ప్రసంగించనున్నారు.బీహార్‌లో 243 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. నవంబర్ 6న మొదటి విడతలో 121 స్థానాలకు ఓటింగ్ జరగగా,రెండో విడత పోలింగ్ నవంబర్ 11న 122 స్థానాలకు జరుగనుంది.ఈ నేపథ్యంలో నారా లోకేశ్ ప్రచారం ఎన్డీఏ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ఇటీవలి కాలంలో ఎన్డీఏ కూటమి మరింత బలోపేతం అవుతుండగా,ఏపీ నుంచి లోకేశ్ వంటి కీలక నేత ప్రచార బరిలోకి దిగడం బీహార్ రాజకీయాల్లో కొత్త చైతన్యం రాబడుతుందని భావిస్తున్నారు.

## ఎన్నికలపై ప్రభుత్వం సెలవు ప్రకటించింది




**హైదరాబాద్,నవంబర్08:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరగబోయే ఉప ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం నవంబర్ 11వ తేదీని సెలవుదినంగా ప్రకటించింది.ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన శనివారం అధికారిక ప్రకటన విడుదల చేశారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం,ఆ రోజు నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాలు,విద్యాసంస్థలు,సంస్థలు పూర్తిగా మూసివేయబడతాయి.పోలింగ్ కేంద్రాలకు ముందురోజు ప్రత్యేక సెలవుకలెక్టర్ హరిచందన స్పష్టంచేస్తూ,నవంబర్ 10వతేదీ,అంటే పోలింగ్‌కు ఒకరోజుముందు,పోలింగ్ కేంద్రాలుగా ఉపయోగించబడే పాఠశాలలు మరియు కార్యాలయాలకు మాత్రమే సెలవు వర్తిస్తుందని తెలిపారు.అయితే పోలింగ్ రోజైన నవంబర్ 11న, నియోజకవర్గం మొత్తంలో అన్ని సంస్థలు,విద్యాసంస్థలు తప్పనిసరిగా మూసివేయాల్సి ఉంటుందని ఆమె ఆదేశించారు.ఓట్ల లెక్కింపు రోజుకు పరిమిత సెలవు అలాగే నవంబర్ 14వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది.ఆ రోజు కౌంటింగ్ కేంద్రాలుగా నిర్ణయించిన ప్రాంతాలకు మాత్రమే సెలవు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ సెలవు దినాల్లో పనిచేయాల్సిన ఉద్యోగులకు జీతంతో కూడిన సెలవు ఇవ్వాలని యాజమాన్యాలకు సూచించారు.ఉప ఎన్నికల ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు వెల్లడించారు.

## దిల్లీ ఎయిర్‌పోర్టులో 800కి పైగా విమానాలు ఆలస్యమయ్యాయి, పరిస్థితి క్రమంగా




**న్యూఢిల్లీ,నవంబర్ 08:**దిల్లీ ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం భారీ అవ్యవస్థ చోటుచేసుకుంది.ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు అవసరమైన ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్‌లో సాంకేతిక లోపం కలగడంతో విమాన రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి.ఈ లోపం కారణంగా 800కి పైగా విమానాలు ఆలస్యమయ్యాయి,అలాగే కొన్ని విమానాలు రద్దు కూడా అయ్యాయి.దీనివల్ల ప్రయాణికులు బోర్డింగ్ గేట్లు, చెక్ ఇన్ కౌంటర్ల వద్ద దీర్ఘకాలం వేచి ఉండాల్సి వచ్చింది.ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ఇండియా ప్రకారం,సిస్టమ్‌లో సమస్య నవంబర్ 6నదిల్లీ ఎయిర్‌పోర్టులో 800కి పైగా విమానాలు ఆలస్యమయ్యాయి,పరిస్థితి క్రమంగా) గుర్తించబడింది.వెంటనే సివిల్ ఏవియేషన్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అంతేకాక, ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్ కార్యకలాపాలు నిలిచిపోకుండా ఉండేందుకు అదనపు సిబ్బందిని నియమించి,విమాన ప్రణాళికలను మాన్యువల్‌గా ప్రాసెస్ చేయడం ప్రారంభించారు.ఈ లోపం నివారణ కోసం ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ నిపుణుల బృందంకు చేరి పర్యవేక్షణ చేపట్టింది.తెలిపిన ప్రకారం, ప్రస్తుతం వ్యవస్థ మళ్లీ పనిచేయడం ప్రారంభించింది.అయితే,ఉన్నందున ఇంకా కొంతకాలం చిన్నపాటి ఆలస్యాలు నమోదయ్యే అవకాశం ఉంది.పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి చేరేందుకు కొంత సమయం పడుతుంది.సంస్థ తెలిపినట్టుగా,ఈ లోపం ఎందుకు జరిగింది అన్నదానిపై త్వరలో విచారణ ప్రారంభించబడుతుంది. ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ వివరాల ప్రకారం,దిల్లీ ఎయిర్‌పోర్టులో బయలుదేరే విమానాలసగటు ఆలస్యం 50 నిమిషాల వరకు నమోదైంది.ఇండిగో,ఎయిర్ ఇండియా,స్పైస్‌జెట్, ఆకాసా ఎయిర్,ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వంటి ప్రధాన ఎయిర్‌లైన్స్ అన్నీ ఈ సమస్యతో ప్రభావితమయ్యాయి.బోర్డింగ్ గేట్ల వద్ద ప్రయాణికులు భారీగా వేచి ఉండటంతో ఎయిర్‌పోర్టులో విశేష క్షోభ కనిపించింది.ప్రస్తుతం అధికారులు అన్ని కార్యకలాపాలను సాధారణ స్థితికి తీసుకురావడానికి చర్యలు వేగవంతం చేస్తున్నారు.ప్రయాణికులు తమ విమానాల తాజా వివరాల కోసం ఆయా ఎయిర్‌లైన్స్‌ను నేరుగా సంప్రదించాలని సూచించారు.

## ప్రియురాలి వేధింపులకు బలైన ప్రియుడు



**హైదరాబాద్,నవంబర్07:**గర్భవతినంటూ డబ్బుకోసం బ్లాక్ మెయిల్ ప్రేమ.పెళ్లి ఈరెండు ప్రతివ్యక్తి జీవితంలో ముఖ్యమే.కోటీశ్వరుడికైనా.పేదవాడికైనా స్పందించే మనసు ఒకేలాఉంటుంది.ఓతోడు కోసంపరితపిస్తుంది.జీవనయానంతో తనతోడు కోసంప్రతి అమ్మాయి,అబ్బాయి అన్వేషిస్తారు.స్వచ్ఛమైన,నిజమైన ప్రేమలు నేటికాలంలో కొరవడుతున్నది. స్వార్థం,సంకుచితం, ధనాపేక్ష ఇవన్నీ ప్రేమను చంపేస్తున్నాయి.అందుకే ప్రేమ పేరుతో ఇటీవల మోసాలు పెరిగిపోతున్నాయి.తాజాగా ఓ యువతి ప్రేమ పేరుతో యువకుడి నుంచి అందినకాడికి దోచేయాలని యత్నించింది.దీంతో ఆ యువకుడు తనువు చాలించాడు.దీనికి సంబంధించిన పూర్తివివరాలుఇలాఉన్నాయి.గర్భం ఐదు లక్షల డిమాండ్‌కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ల్యాబ్ లో పనిచేస్తున్న అరుణ అనే పనిమనిషితో కృపాసాగర్ అనే వ్యక్తికి వివాహేతర సంబంధం ఉంది.దీంతో అరుణ గర్భం దాల్చడంతో పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టింది.కృపాసాగర్ నుంచి 5లక్షలు లాగేసింది.అయితే మూడునెలల క్రితం మరో యువతితో కృపాసాగర్ వివాహం చేసుకున్నాడు.ల్యాబ్ వద్ద గొడవ, ఆత్మహత్య చేసుకున్న కృపాసాగర్ అయితే అరుణ తాను మరోసారి తాను గర్భిణీ అని దానికి కృపాసాగర్ కారణం అంటూ ల్యాబ్ వద్ద గొడవకు దిగింది. అరుణ వేధింపులు తాళలేక కృపాసాగర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు.అరుణ డబ్బు కోసం తన భర్తను బ్లాక్ మెయిల్ చేసిందని,అందుకే తన భర్త తనువు చాలించినట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది.అరుణపై కఠిన చర్యలు తీసుకోవాలని అరుణ డిమాండ్ చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నారు.

## మరో 4,900 ప్రభుత్వ పాఠశాలల్లో యూకేజీ తరగతులు ప్రారంభం



**హైదరాబాద్,నవంబర్07:**తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది.రాబోయే విద్యాసంవత్సరం 202627 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మరో 4,900 ప్రభుత్వ పాఠశాలల్లో యూకేజీ తరగతులను ప్రారంభించనుంది.ఇప్పటికే వెయ్యి పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేసింది.ఈ కొత్త నిర్ణయం ద్వారా ప్రీప్రైమరీ స్థాయిలో ప్రభుత్వ విద్యకు కొత్త ఊపుని ఇవ్వాలనే ఉద్దేశ్యం సర్కారు వ్యక్తం చేసింది.ప్రతి పాఠశాలలో ఒక ఇన్‌స్ట్రక్టర్ (టీచర్) మరియు ఒక ఆయా (అటెండెంట్) నియామకం చేయనున్నారు.అంటేమొత్తం 9,800కొత్తఉద్యోగాలు కల్పించబడనున్నాయి. విద్యా శాఖ అధికారులు ఈ నియామక ప్రక్రియను దశల వారీగా చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రతి గ్రామ పంచాయతీకి ప్రీప్రైమరీ పాఠశాలప్రభుత్వం ప్రణాళిక ప్రకారం,దశల వారీగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కనీసం ఒక ప్రీప్రైమరీ పాఠశాలను ఏర్పాటు చేయాలని భావిస్తోంది.దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపిల్లలకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. విద్యాశాఖ అధికారులు తెలిపిన ప్రకారం,యూకేజీ తరగతుల ద్వారా పిల్లల్లో మౌలిక పాఠన సామర్థ్యాలు,భాషా నైపుణ్యాలు,సామాజిక ప్రవర్తనలో మెరుగుదల సాధ్యమవుతుందని తెలిపారు. చిన్న వయసులోనే విద్యకు బలమైన పునాది వేయడమే ఈ ప్రణాళిక ప్రధాన ఉద్దేశ్యం.ఆధునిక సదుపాయాలు,ప్రత్యేక శిక్షణ యూకేజీ తరగతుల కోసం ఎంపిక చేసిన పాఠశాలల్లో పిల్లలకు అనుకూలంగా ఆధునిక సదుపాయాలు, బొమ్మలు, నేర్చుకునే పరికరాలు,సురక్షిత వాతావరణం కల్పించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి చిన్నపిల్లల బోధన పద్ధతులను మెరుగుపరచనున్నారు.ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్య తెలంగాణలో సమగ్ర విద్యా సంస్కరణలకు దారితీస్తుందని విద్యా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.యూకేజీ స్థాయి నుండి ప్రభుత్వ విద్యను ఆకర్షణీయంగా మార్చడం ద్వారా ప్రైవేట్ విద్యా ఆధారపడే ధోరణి తగ్గుతుందని వారు పేర్కొన్నారు.

## నా కొడుకును దారుణంగా హతమార్చారు.. రియాజ్ తల్లి



**నిజామాబాద్,నవంబర్08:**ఇటీవల కానిస్టేబుల్ ప్రమోద్ ను హతమార్చిన కేసులో పోలీసుల కాల్పులో మరణించిన రియాజ్ పై అతని తల్లి సంచల వ్యాఖ్యలు చేసింది.నా కొడుకు మెడ విరిచేశారని,పొట్టలో నుండి పేగులు బయటకు వచ్చాయని ఆమె ఆరోపిస్తున్నారు.నిజంగా నాకొడుకు హంతకుడు అయితే అందుకు ఆధారాలను చూపించాలని,తనకు మనశ్శాంతిగా ఉంటుదని అన్నారు.తన కొడుకు చనిపోయినప్పుడు,అంతిమయాత్రలో తీసుకెళ్తుంటే కొందరు పటాకులు కాల్చి,సంబరాలు చేసుకున్నారని ఆమె వాపోయింది.శ్మశాన వాటికలో అంత్యక్రియలు చేస్తుంటే,ఇక్కడ చేయకూడదు అని వెళ్లగొట్టారని,ఇలాంటి పరిస్థితి ఏ తల్లికీ రాకూడదని రియాజ్ తల్లి కంటతడి పెట్టింది.చట్టం తమ చేతిలో ఉందని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న పోలీసుల తీరుపై ఆమె తీవ్ర విమర్శలు చేశారు.రియాజ్ మృతిపై సామాజిక వేత్త సంచలన వ్యాఖ్యలు రియాజ్ ఒక పోలీస్ అధికారిని నిజంగా చంపితే అతను నిజామాబాద్ లో ఉంటాడా.వాళ్ల కుటుంబాన్నీ తీసుకొని పారిపోడా? పోలీసులు తన కుటుంబాన్ని హింసిస్తున్నారని రియాజ్ తానే స్వయంగా లొంగిపోయాడు అని సామాజికవేత్త పోలీసులపై పలు ఆరోపణలు చేశారు.లొంగిపోయిన తర్వాత పోలీసులు అతనిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి,చిత్రహింసలు పెట్టారని,అతను కస్టడీలోనే చనిపోయినట్లుగా ఆయన ఆరోపించారు.రియాజ్ మెడ విరిగిపోయింది, శరీరంపై పలు గాయాలు ఉన్నాయని,ఇలాంటి రియాజ్ పోలీసులను ఎదిరించి గన్ లాక్కుంటాడా. అని ఆయన ప్రశ్నించారు.చివరికి ఆ ఒత్తిడిని తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడ్డాడు.సుమారు 15 ఏళ్ల క్రితంఅతని తండ్రి మరణించగా,ప్రస్తుతం తల్లి, చెల్లి మాత్రమే కుటుంబంలో ఉన్నారు.పోలీసులు దర్యాప్తు ముమ్మరం ఇరువురి ఘటనల పట్ల పోలీసు శాఖలో తీవ్ర విచారం నెలకొంది. మానసిక ఒత్తిడులు, ఆర్థిక ఇబ్బందులు, ఆన్‌లైన్ గేమింగ్ ప్రభావం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు సూచించారు.

## హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్ నిర్వాకం వైరల్



**హైదరాబాద్,నవంబర్08:** హైదరాబాద్‌లో ఓ ఆటోడ్రైవర్ నిర్వాకం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.నగరంలోని మలక్‌పేటనుంచి చాదర్‌ఘాట్ వైపు వెళ్తూ,ఆటో నడుపుతూనే తన పక్కన కూర్చున్న యువతితో అసభ్యంగా ప్రవర్తించిన వీడియో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.రద్దీగా ఉన్న రహదారిపై ప్రయాణికుల సురక్షను పక్కనబెట్టి,ప్రమాదకరంగా డ్రైవింగ్ చేస్తూ ప్రేమలో మునిగిపోయిన డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తమవుతోంది.వెనుక వస్తున్న వాహనదారులు ఈ దృశ్యాలను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది వేగంగా వైరల్ అయింది.వీడియోలో డ్రైవర్ ప్రవర్తనను గమనించిన చాదర్‌ఘాట్ పోలీసులు వెంటనే చర్యలకు దిగారు.ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌లను సేకరించి,ఆటో నంబర్ ద్వారా డ్రైవర్ వివరాలనుగుర్తించారు.విచారణలో ఆ ఆటో నల్లగొండ జిల్లాకు చెందినదని తేలింది.

## పార్లమెంట్ శీతాకాల సమావేశాలు.. షెడ్యూల్ రిలీజ్



**న్యూఢిల్లీ,నవంబర్ 08:**పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది.డిసెంబర్ 1వతేదీ నుంచి సమావేశాలు ప్రారంభంకానున్నాయని కేంద్రప్రభుత్వం శనివారం ప్రకటించింది. మొత్తం 19 రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాలు డిసెంబర్19న ముగియనున్నాయి. రాష్ట్రపతి ఆమోదం,మంత్రి ప్రకటన ఈ విషయాన్ని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అధికారికంగా వెల్లడించారు.శీతాకాల సమావేశాల నిర్వహణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారని ఆయన తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ చేశారు.పార్లమెంటరీ వ్యవహారాల అత్యవసర పరిస్థితులకు లోబడి, డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను రాష్ట్రపతిఆమోదించారు" అని కిరణ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.దీంతో సమావేశాల నిర్వహణకు మార్గం సుగమమైంది. త్వరలోనే ఈ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై ప్రభుత్వంకసరత్తుప్రారంభించనుంది.

వార్త
న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి



DOWNLOAD

## మహారాష్ట్ర మంత్రి నిర్వాకం.. రూ. 200 కోట్ల భూమి రూ. 3 కోట్లకే సొంతం




**నంద్యాల,నవంబర్07:**మహారాష్ట్ర రాజకీయాల్లో భూకుంభకోణం ఆరోపణలు మరోసారి సంచలనం సృష్టిస్తున్నాయి.ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కుమారుడిపై వచ్చిన భూ వివాదం ఇంకా సద్దుమణగక ముందే,తాజాగా రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్‌నాయక్‌పై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి.దాదాపు రూ.200 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూ.3 కోట్లకే దక్కించుకున్నారని ఆయనపై ఆరోపణలు వచ్చాయి.కాంగ్రెస్ నాయకుడి ఆరోపణ ఈ ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ వడెట్టివార్ విలేకరుల సమావేశంలో చేశారు. ప్రతాప్ సర్‌నాయక్ మీరా భయాందర్ ప్రాంతంలో దాదాపు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని అతి తక్కువ ధరకు కొనుగోలు చేశారని,ఆ స్థలంలో ఆయన ఒక విద్యా సంస్థను ఏర్పాటు చేసినట్లు వడెట్టివార్ తెలిపారు.రెవెన్యూ మంత్రి స్పందన, అజిత్ పవార్ కేసు ఈ ఆరోపణలపై మహారాష్ట్ర రెవెన్యూమంత్రి చంద్రశేఖర్ బవాంకులే స్పందించారు. ఈ విషయం గురించి తాను విన్నానని,అయితే దీనిపై తమకు ఎవరి దగ్గరి నుంచి అధికారిక ఫిర్యాదులు అందలేదని తెలిపారు.ప్రతిపక్షాలు ఫిర్యాదు చేయడం మానేసి, మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. భూమికి సంబంధించి ఏదైనా ఫిర్యాదు అందితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఇదిలాఉండగా,అజిత్‌పవార్ కుమారుడు పార్థ్‌పవార్‌కు చెందిన సంస్థకు కూడా రూ.18,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని రూ.300కోట్లకే విక్రయించినట్లు కాంగ్రెస్ గతంలో ఆరోపించింది.ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ అంశంపై దర్యాప్తునకు బృందాన్ని ఏర్పాటు చేశారు.

## ట్రంప్ షట్ డౌన్ తో సంక్షోభంలో విమానాశ్రయం



**హైదరాబాద్,నవంబర్07:**వెయ్యికి పైగా విమానాలు రద్దు అమెరికాలో షట్ డౌన్ కారణంగా విమానయాల రంగంపై కూడా తీవ్ర ప్రభావం పడింది.వెయ్యికిపైగా విమానాల సర్వీసులు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికుల్లో ఆందోళన నెలకొంది.ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని ప్రయాణికులు అంటున్నారు.ఎయిర్ ట్రాఫిక్కం ట్రోలర్స్ పై ఒత్తిడి తగ్గించడానికి విమాన సేవల్లో కోత విధించాలని నిర్ణయం తీసుకోవడంతో ఈ ఇబ్బందులు తలెత్తాయి.షట్ డౌన్ కారణంగా విమాన సేవల్లోకొత విధించినట్లు దేశ రవాణాశాఖ మంత్రి సీన్ డఫీ ప్రకటించారు. దీని ప్రకారం దేశంలోని రద్దీ ఎక్కువగా ఉండే 40 ప్రాంతాల్లో 10శాతం విమాన సర్వీసులను రద్దు చేయాలని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ఆదేశించింది.దీనిని శుక్రవారం నుంచిఅమల్లోకి తీసుకొచ్చారు.పరిమిత సంఖ్యలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ పై ఒత్తిడి తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణాశాఖ మంత్రి సీన్ డఫీ పేర్కొన్నారు. పరిస్థితి మరింత అదుపుతప్పితే అదనపు ఆంక్షలు విధిస్తామని మంత్రి డఫీ వెల్లడించారు.ఇది ప్రజల భద్రత కోసం తీసుకున్న నిర్ణయమని తెలిపారు. షట్ డౌన్ ముగిస్తే పరిస్థితి మెరుగవుతుందని అన్నారు. శుక్రవారం ఒక్కరోజు వెయ్యికి పైగా విమానాలు రద్దు అయ్యాయని ఫ్లైట్ అవేర్ వెబ్ సైట్ వెల్లడించింది.ఇది గురువారం కంటే ఐదురెట్లు ఎక్కువ అనితెలిపింది.రేగన్ జాతీయ విమానాశ్రయంపై దీనిప్రభావం ఎక్కువగా పడింది. 18 శాతం అంటే 81 విమానాలు రద్దయ్యాయి. షికాగో ఓ పేర్, అట్లాంటా,డల్లాస్,డెన్వర్ వంటి కేంద్రాల్లో కూడా 3శాతం వరకు విమానాలు రద్దయ్యాయి.హ్యూస్టన్ లోని జార్జ్ బుష్ ఇంటర్ కాంటినెంటల్ ఎయిర్ పోర్ట్,అట్లాంటా,డల్లాస్, డెన్వర్,చార్లెట్ వంటి ప్రధాన కేంద్రాల్లో పెద్ద ఎత్తున సెక్యూరిటీ లైన్లు కదల్లేకపోవడంతో ప్రయాణికులు నేలపై కూర్చోవాల్సి వచ్చింది.ఇలాంటిపరిస్థితి ఎప్పుడూ చూడలేదని ప్రయాణీకులు అంటున్నారు.ప్రయాణీకులను కీలక సూచనలు ఎయిర్‌లైన్స్ నిపుణులు ప్రయాణికులను శాంతంగాఉండమని, ప్రత్యామ్నాయ విమానాల వివరాలు ముందుగానే తెలుసుకోవాలని సూచిస్తున్నారు.మీ ఫ్లైట్ర రద్దయితే,రీఫండ్ హక్కు ఉంటుంది. కానీ భోజనం లేదా హోటల్ ఖర్చులు ఎయిర్ లైన్ పిధిలో ఉండవు అని యుఎస్ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ తెలిపింది. యునైటెడ్,అమెరికన్ ఎయిర్ లైన్స్ చాలామంది ప్రయాణికులను రీబుక్ చేయగలిగాయి. డెల్టా 170విమానాలను, అమెరికన్ రోజుకు220విమానాలు,సౌత్వెస్ట్ 120 విమానాలను రద్దుచేసింది.



# ఆప్యాంగా ఆలింగనం చేసుకున్న రేవంత్ రెడ్డి, బాలయ్య



**హైదరాబాద్,నవంబర్08:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నందమూరి బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇవాళ రేవంత్, సోదరుడు,తిరుపతి రెడ్డి కూతురి పెళ్లి వేడుక హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ కన్వెన్షన్ హాల్లో జరిగింది.ఈ వేడుకకు రాజకీయ,సినీ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.వాతావరణం ఉత్సాహంగా మారడం సహజం ఆ సందర్భంలోనే ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ సీఎం రేవంత్ రెడ్డి ని కలుసుకున్నారు.ఇద్దరూ ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటూ మాట్లాడిన దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.బాలయ్య ఎక్కడికి వెళ్లినా అక్కడి వాతావరణం ఉత్సాహంగా మారడం సహజం.ఆయనకు ఉన్న మాస్ ఇమేజ్ కారణంగా ఆయనకు రాజకీయ నాయకులు,సినీ తారలు,ప్రత్యేక గౌరవం ఇస్తారు.తిరుపతి రెడ్డి కుమార్తె పెళ్లి వేడుకలో తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ గారు.

# ఐదో టీ20 సిరీస్.. విజేతగా భారత్

**బ్రిస్బేన్,నవంబర్ 01:**బ్రిస్బేన్ వేదికగా జరగాల్సిన ఐదో టీ20 అంతా ఆసక్తిగా ఎదురుచూస్తుండగా,వర్షం మాత్రం మ్యాచ్‌ను పూర్తిగా చెడగొట్టింది. ప్రారంభం నుంచే భారత ఓపెనర్లు అదిరిపోయే ఆరంభం ఇచ్చినా,ఆ దూకుడును వర్షం నిలిపేసింది.చివరికి మ్యాచ్ రద్దయిందని అంపైర్లు ప్రకటించడంతో,ముందంజలో,21 తేడాతో ఉన్న సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకుంది.దూకుడుగా ప్రారంభించిన టీమిండియా టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు మొదటి ఓవర్ నుంచే దాడి మోడ్‌లోకి వెళ్లింది.శుభ్‌మన్ గిల్,అభిషేక్ శర్మ కలిసి అద్భుతమైన ఆరంభం అందించారు. కేవలం 4.5 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా 52 పరుగులు నమోదు చేసారు.గబ్బాలో భారత ఇన్నింగ్స్ 4.5 ఓవర్ వద్ద అంతరాయం కలిగించిన వర్షం..ఎంతకూ తగ్గకపోవడంతో అంపైర్లు చివరకు ఆటను రద్దు చేశారు. దాంతో..ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు విజయాలు సాధించిన



సూర్యకుమార్ యాదవ్ బృందం విజేతగా నిలిచింది.

# షమీ మాజీ భార్య భరణం పెంపుపై వివాదం



**న్యూఢిల్లీ,నవంబర్ 08:**భారత క్రికెటర్ మొహమ్మద్ షమీ మాజీ భార్య హసీన్ జహాన్ మరోసారి వార్తల్లోకి వచ్చారు.ప్రస్తుతం ఆమె తనకు నెలకు ఇచ్చే రూ.4 లక్షల భరణం సరిపోవట్లేదని, దానిని రూ.10 లక్షలకు పెంచాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఈ విషయంపై సోషల్ మీడియాలో విస్తృత చర్చ జరుగుతోంది.జహాన్ నిర్ణయంపై నెటిజన్లు విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.కొంతమంది ఆమెను విమర్శిస్తూ విడాకుల తర్వాత మాజీ భర్తపై ఆధారపడటం ఎందుకు? సొంత కాళ్లపై నిలబడటమే స్త్రీ స్వావలంబన కాదా?"అంటూ ప్రశ్నిస్తున్నారు.మరికొందరు మాత్రం "భరణం అనేది వ్యక్తి జీవన స్థాయి, పిల్లల అవసరాలు,ఖర్చుల ఆధారంగా నిర్ణయించబడుతుంది.అది భర్త ఆదాయంతో సంబంధం ఉండకూడదు" అని అభిప్రాయపడుతున్నారు.లీగల్ నిపుణుల ప్రకారం, కోర్టు భరణం మొత్తం నిర్ణయించే సమయంలో భర్త, భార్యల ఆర్థిక స్థితి, పిల్లల బాధ్యతలు, జీవన ప్రమాణాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో హసీన్ జహాన్ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ అనంతరం తుది నిర్ణయం వెలువడనుంది.

# రోహిత్, కోహ్లీల కెరీర్ చివరి దశలో ఉంది: స్టీవ్ వా



**విజయవాడ,నవంబర్07:**విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల భవిష్యత్తుపై ఇప్పుడు ప్రపంచ క్రికెట్‌లో చర్చ నడుస్తోంది. ముఖ్యంగా వన్డే ఫార్మాట్‌లో వీరిద్దరూ కొనసాగుతారా లేదా అనే ప్రశ్నకు సమాధానం వెతుకుతున్న సమయంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ వా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి.ఆయన మాట్లాడుతూ,ఆట కంటే ఏ ఆటగాడూ గొప్ప కాదు" అని చెబుతూ,కెరీర్ చివరి దశలో ఉన్న ఇలాంటి దిగ్గజాల విషయంలో సెలక్షన్ కమిటీ అవసరమైతే కఠిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించాడు.ఒక యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్టీవ్ వా మాట్లాడుతూ..ఆటగాళ్లు కొంత బాధ్యత తీసుకోవాలి. ఆట కంటే తాము గొప్ప అని ఎప్పుడూ అనుకోకూడదు.ఎవరూ శాశ్వతం కాదు. వారి స్థానంలో మరొకరు వస్తారనే వాస్తవాన్ని గ్రహించాలి.ఆటను ఆటగాళ్లు శాసించలేరు. అంతిమంగా జట్టు ప్రయోజనాల దృష్ట్యా సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌దే తుది నిర్ణయం కావాలి" అని స్పష్టం చేశాడు.ప్రస్తుతం విరాట్ కోహ్లీ,రోహిత్ శర్మ తమ అంతర్జాతీయ కెరీర్ చివరి అంకంలో ఉన్నారు.ఇప్పటికే టీ20,టెస్ట్ ఫార్మాట్ల నుంచి తప్పుకున్న ఈ ఇద్దరూ కేవలం వన్డేలకు మాత్రమే పరిమితమయ్యారు.వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ ఒక సెంచరీ రెండేళ్లలో జరగనున్న 2027 ప్రపంచకప్ (2027 నాటికి కోహ్లీకి 39, రోహిత్‌కు 40 ఏళ్లు నిండుతాయి.దీంతో వారి ఫిట్‌నెస్, ఫామ్ చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీతో టాప్ స్కోరర్‌గా నిలవగా,వరుసగా రెండు డకౌట్ల తర్వాత చివరి మ్యాచ్‌లో కోహ్లీ 74 పరుగులతో రాణించాడు.ఈ నేపథ్యంలో భారత సెలక్టర్లకు స్టీవ్ వా కొన్ని ముఖ్యమైన సూచనలు చేశాడు.సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నవారు ఆటగాళ్లతో మరీ సన్నిహితంగా ఉండకూడదు.కొంత దూరం పాటించినప్పుడే కఠినమైన నిర్ణయాలు స్వేచ్ఛగా తీసుకోగలరు.అజిత్ అగార్కర్ ఆటగాళ్లతో మంచి సంబంధాలు కలిగి ఉండాలి.కానీ,అదే సమయంలో అవసరమైనదూరం కూడాపాటించాలి. కోహ్లీ,రోహిత్ వంటి అనుభవజ్ఞులతో వారి భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడటం చాలా ముఖ్యం.కానీ,జట్టు కోసం ఏది మంచిదో ఆ నిర్ణయం తీసుకునే అధికారం మాత్రం సెలక్టర్‌కే ఉండాలి" అని పేర్కొన్నాడు.

# చిన్న పండులో మహా ఆరోగ్య రహస్యం



**న్యూఢిల్లీ,నవంబర్ 08:**బ్లూబెర్రీస్ చిన్నగా,గుండ్రంగా,నీలిరంగులో ఉండే రుచికరమైన పండు.యూరప్,ఆసియా, ఉత్తర అమెరికా,దక్షిణ అమెరికా దేశాల్లో ప్రధానంగా పండే ఈ పండు,ఖరీదైనదైనా అద్భుతమైన పోషక విలువలతో ప్రసిద్ధి చెందింది.ఇందులో విటమిన్ సి,విటమిన్ కె, పొటాషియం,మాంగనీస్, ఫైబర్, అలాగే యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.బరువు నియంత్రణకు సహాయపడే బ్లూబెర్రీస్ బ్లూబెర్రీస్‌లో కేలరీలు తక్కువగా ఉండటంతో పాటు ఫైబర్ అధికంగా ఉంటుంది.ఇవి తినడం వల్ల ఎక్కువసేపు ఆకలి వేయకుండా కడుపు నిండిన భావన కలుగుతుంది.అలాగే,వాటిలో ఉండే ఆంథోసైనిన్స్ అనే పదార్థాలు బరువు నియంత్రణలో సహాయపడతాయి.బరువు తగ్గాలనుకునేవారికి బ్లూబెర్రీస్ సహజమైన ఆహార ఎంపికగా చెప్పుకోవచ్చు.గుండె ఆరోగ్యానికి అద్భుతమైన మిత్రంబ్లూబెర్రీస్ రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి.వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం గుండెపోటు,స్ట్రోక్ ప్రమాదాలను తగ్గిస్తుంది.విటమిన్‌సి,బి6,పొటాషియం,ఫైబర్,యాంటీ ఆక్సిడెంట్లు కలిసిన సమ్మేళనం గుండెకు రక్షణ కవచంలా పనిచేస్తుంది.జీర్ణక్రియను మెరుగుపరచే సహజ మార్గం బ్లూబెర్రీస్‌లో ఉన్న ఫైబర్ పేగు వ్యవస్థను శుభ్రపరుస్తూ జీర్ణక్రియను బలోపేతం చేస్తుంది. వీటిని తీసుకోవడం వల్ల అజీర్ణం,ఆమ్లత్వం,గ్యాస్, కడుపునొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. పేగుల ఆరోగ్యాన్ని కాపాడడంలో ఇవి సహజ ఔషధాల్లా పనిచేస్తాయి.మెదడు శక్తిని పెంచే సహజ టానిక్ బ్లూబెర్రీస్‌లోని యాంటీఆక్సిడెంట్లు మెదడు నాడీ కణజాలాన్ని రక్షించి,ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి.వాటిలో లభించే విటమిన్లు,ఖనిజాలు మెదడు క్రియలను చురుకుగా ఉంచి, జ్ఞాపకశక్తి మెరుగుపడటానికి తోడ్పడతాయి.చర్మ సౌందర్యానికి రక్షణకవచం బ్లూబెర్రీస్‌లో విటమిన్ సి,ఎ,ఇ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.ఇవి చర్మ కణజాలాన్ని పునరుద్ధరించడంతో పాటు వృద్ధాప్య లక్షణాలను తగ్గిస్తాయి.చర్మాన్ని ప్రకాశవంతంగా,యవ్వనంగాఉంచుతాయి.అంతేకాక,ఇవి క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులను నిరోధించడంలో సహాయపడతాయి. వాణిజ్యపరంగా లభించే బ్లూబెర్రీలు సాధారణంగా తూర్పు మరియు ఉత్తర మధ్య ఉత్తర అమెరికాలో మాత్రమే సహజంగా లభించే జాతుల నుండి వస్తాయి. ఈ జాతిలోని ఇతర విభాగాలు పసిఫిక్ వాయువ్య మరియు దక్షిణ యునైటెడ్ స్టేట్స్,దక్షిణ అమెరికా, యూరప్ మరియు ఆసియాతో సహా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు చెందినవి. ఈ ప్రాంతాలలో చాలా వరకు ఇతర అడవి పొదలు హకిల్బెర్రీస్ మరియు వోర్టిల్బెర్రీస్ (ఉత్తర అమెరికా) మరియు బిల్బెర్రీస్ (యూరప్) వంటి సారూప్యంగా కనిపించే తినదగిన బెర్రీలను ఉత్పత్తి చేస్తాయి. ఈ జాతులను కొన్నిసార్లు "బ్లూబెర్రీస్" అని పిలుస్తారు మరియు బ్లూబెర్రీ జామ్ లేదా ఇతర ఉత్పత్తులుగా అమ్ముతారు.ఇంగ్లీష్ కాకుండా ఇతర భాషలలో బ్లూబెర్రీస్ పేర్లు తరచుగా "బ్లూబెర్రీ" అని అనువదిస్తాయి, ఉదా. స్కాట్స్ బ్లేబెర్రీ మరియు నార్వేజియన్ బ్లూబెర్. బ్లేబెర్రీ, బ్లూబెర్ మరియు ఫ్రెంచ్ మిర్టిల్లెస్ సాధారణంగా యూరోపియన్ స్థానిక జు. మిర్టిల్లస్ (బిల్బెర్రీ) ను సూచిస్తాయి, అయితే బ్లూట్స్ ఉత్తర అమెరికా బ్లూబెర్రీని సూచిస్తాయి. సైనోకాకస్ బ్లూబెర్రీలను దాదాపు ఒకేలా కనిపించే బిల్బెర్రీల నుండి సగానికి కత్తిరించినప్పుడు వాటి మాంసం రంగు ద్వారా వేరు చేయవచ్చు. పండిన బ్లూబెర్రీలు లేత ఆకుపచ్చ మాంసాన్ని కలిగి ఉంటాయి, అయితే బిల్‌బెర్రీస్, వోర్ట్‌బెర్రీస్ మరియు హకిల్‌బెర్రీస్ ఎరుపు లేదా ఊదా రంగులో ఉంటాయి.



## రాజ్ నిడిమోరుతో సమంత కొత్త ఫొటో వైరల్

**టాలీవుడ్,నవంబర్08:**టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత సోషల్ మీడియాలో షేర్ చేసిన తాజా పోస్ట్ ఇప్పుడు ట్రెండింగ్‌లో ఉంది.ప్రముఖ దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి ఉన్న ఫోటోను ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకోవడంతో,వీరిద్దరి మధ్య ఉన్న సంబంధంపై మరోసారి చర్చ మొదలైంది.సమంత క్యాప్షన్ చర్చనీయాంశం సమంత తన పోస్ట్‌లో స్నేహితులు,కుటుంబ సభ్యులతో కలిసి ఉన్నాను" అని పేర్కొంది. ఈ ఫోటోకు జతగా ఆమె తన కెరీర్ గురించి సుదీర్ఘమైన నోట్ రాసింది. "గత ఏడాదిన్నరలో నా కెరీర్‌లో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నాను. రిస్క్ తీసుకుంటూ,నా అంతర్‌దృష్టిని నమ్మి ముందుకు సాగుతున్నాను.ఈ రోజు చిన్న విజయాలను కూడా జరుపుకుంటున్నాను"అని సమంత తెలిపింది.వృత్తిపరమైన విజయాలపై దృష్టి తనతో పనిచేసిన వారిని ప్రశంసిస్తూ,నేను కలిసి పనిచేసిన వారు ప్రతిభావంతులు,కష్టపడి పనిచేసే నిజాయతీపరులు.వారికి నేను ఎంతో కృతజ్ఞతగా ఉన్నాను.ఇది నా కొత్త ప్రయాణానికి ఆరంభం మాత్రమే"అని సమంత పేర్కొంది.సమంత, రాజ్ నిడిమోరు మధ్య ఉన్న అనుబంధంపై ఇప్పటికే పలు వదంతులు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో,ఈ ఫోటో ఆ చర్చలకు మరింత ఊతమిచ్చింది.అయితే ఆమె పోస్టులో వృత్తి, కృతజ్ఞత,అభివృద్ధి గురించే ప్రస్తావించడం గమనార్హం. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతోంది.

## షారుఖ్ ఖాన్‌పై మాజీ ప్లేయర్ భార్య ప్రశంసలు



**టాలీవుడ్,నవంబర్08:**భారత క్రికెటర్ చేతేశ్వర్ పుజారా,భార్య పూజా పుజారా ఇటీవల రాసిన పుస్తకంలో బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ గురించి చెప్పిన విషయాలు సోషల్ మీడియాలో చర్చనీయాంశమయ్యాయి.2009 ఐపీఎల్ సీజన్ సందర్భంగా,యువ క్రికెటర్ ఛతేశ్వర్ పుజారా కు మోకాలికి గాయమైంది.దీనికి తక్షణ శస్త్రచికిత్స అవసరమైంది. గాయం కారణంగా పుజారా మానసికంగా కుంగిపోయాడు.అయితే,పుజారా కుటుంబం అతనికి సొంత ఊరు రాజ్‌కోట్లో చికిత్స చేయించాలని భావించింది.అప్పుడు దక్షిణాఫ్రికా లో చికిత్స చేయించేందుకు,షారూఖ్ ఖాన్ జోక్యం చేసుకున్నారు. పుజారాకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని గట్టిగా నమ్మిన,అతనికి ప్రపంచంలోనే అత్యుత్తమ వైద్యం అందాలని పట్టుబట్టారు.పుజారాకు చికిత్స చేయించడానికి,అతని కుటుంబ వైద్యుడు డా.షా,ఎంత మంది కుటుంబ సభ్యులనైనా సౌత్ ఆఫ్రికాకు విమానంలో తీసుకెళ్లడానికి అయ్యే ఖర్చు మొత్తాన్ని తానే భరిస్తానని హామీ ఇచ్చారు.పుజారా తండ్రి అరవింద్ పుజారాకు పాస్‌పోర్ట్ లేకపోవడంతో,తరపున కోల్‌కతా నైట్ రైడర్స్ మేనేజ్‌మెంట్ అతి తక్కువ సమయంలో అన్ని పత్రాలను సిద్ధం చేయించింది,అరవింద్ పుజారా త్వరగా దక్షిణాఫ్రికాకు చేరుకోవడానికి వీలు కలిగింది.తన తండ్రిని,కుటుంబ వైద్యుడిని సౌత్ ఆఫ్రికాలో చూసిన పుజారా కళ్ళలో ఆనందాన్ని అరవింద్ పుజారా గుర్తు చేసుకున్నారు.అతను ఒంటరిగా విదేశీ గడ్డపై, గదికి పరిమితమై,చాలా నిరాశగా ఉన్నాడు.నన్ను చూసినప్పుడు అతని ముఖంలో చిన్న పిల్లాడి చిరునవ్వు కనిపించింది,అని ఆయన తెలిపారు.సౌత్ ఆఫ్రికాలో శస్త్రచికిత్స విజయవంతమైంది,ఆ తర్వాత పుజారా పూర్తిగా కోలుకుని భారత టెస్ట్ జట్టులో స్థానం సంపాదించుకోగలిగాడు.

## కోయంబత్తూర్ ఘటన.. నిందితులకు మరణశిక్ష విధించాలని విశాల్ డిమాండ్



**బాలీవుడ్,నవంబర్07:**యాక్షన్ హీరో విశాల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.తమిళ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఆయనకు ఉన్న పేరు,ఇమేజ్ చాలా పెద్దది.అటు తెలుగు రాష్ట్రాల్లోనూ విశాల్‌కు అభిమానులు ఉన్నారు.ఆయన నటించిన సినిమాలు తరచుగా తెలుగులోనూ విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను సాధించాయి.ప్రత్యేకించి ఆయన చేసే యాక్షన్ సీక్వెన్స్‌లు,మాస్ డైలాగ్‌లు ప్రేక్షకులను అలరిస్తాయి.హిట్ లేదా ఫ్లాప్ అనే తేడా లేకుండా ప్రతి ఏడాది,రెండు మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు,విశాల్ ప్రస్తుతం,తమిళ ఇండస్ట్రీలో బిజీహీరోగా కొనసాగుతున్నారు. కోయంబత్తూర్ విమానాశ్రయం సమీపంలో ఓ కళాశాల విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటన తీవ్ర కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. తన స్నేహితుడితో కారులో ఉన్న ఓ విద్యార్థినిని ముగ్గురు యువకులు అపహరించి ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డారు.ఈ అత్యాచారాలను రాజకీయం చేయడం మానుకోండి ఈ ఘటనపై కేసు నమోదు చేమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.అయితే ఈ ఘటనపై స్పందిస్తూ.రాత్రిపూట ఆ విద్యార్థిని బయటకు ఎందుకెళ్లిందని ఎమ్మెల్యే ఈశ్వరన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.అర్ధరాత్రి పురుషుడితో బయటకు వెళ్లడాన్ని సామాజిక పతనంగా అభివర్ణించారు.దీంతో ఈ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

## రేవంత్ రెడ్డిపై కవిత ఫైర్

హన్మకొండ:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహార శైలిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలుచెల్లించాలని కోరుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలను "తాట తీస్తా,తొక్కుతా"అంటూ ముఖ్యమంత్రి హెచ్చరించడాన్ని ఆమె తప్పుబట్టారు.సీఎం వాడిన భాష వీధి రౌడీలు కూడా సిగ్గుపడేలా ఉందని కవిత ఘాటుగా విమర్శించారు.మాట తప్పింది మీరే:కవిత నిలదీత "జనం బాట" కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన కవిత, హన్మకొండలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతోనే కాలేజీ యాజమాన్యాలు బంద్‌కు పిలుపునిచ్చాయి.మాట తప్పింది మీరు.అలాంటప్పుడు వారి తాట, తోలు తీస్తామని అనడం ఎంతవరకు సమంజసం? తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిలబడిన వారిపై మీ వీరంగమా?అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు.యాజమాన్యాలకు అండగా పోరాటం ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి,యాజమాన్యాలను బెదిరించే ధోరణి అవలంబిస్తోందని కవిత ఆరోపించారు.విద్యార్థుల కోసం పోరాడుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు తాము అండగా ఉంటామని,వారి తరఫున పోరాడతామని ఆమె భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలి కానీ, బెదిరింపులతో కాదని ఆమె హితవు పలికారు.